క్లుప్తంగా

రేపు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నామినేషన్

నల్లగొండ : నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈ నెల 7న నామినేషన్ వేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 11 గంటలకు నల్లగొండ పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో గల వేంకటేశ్వర ఆలయంలో నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కోమటిరెడ్డి నల్లగొండ ఆర్డీఓ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి నామినేషన్ పత్రాలు సమర్పించనున్నట్లు పేర్కొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కనగల్ : మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన బొమ్మపాల నర్సమ్మ అనారోగ్యంతో మృతిచెందగా ఆమె కుటుంబానికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పంపిన రూ.10 వేల నగదును ఆదివారం వైస్ ఎంపీపీ రాంగిరి శ్రీధర్ రావు అందించారు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన రాగం పల్లయ్య అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆయన కుటుంబానికి రూ.10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆదిమల్ల లింగయ్య, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ శేఖర్‌రెడ్డి, రామచంద్రం, పిల్లి జనార్దన్, బొమ్మపాల గణేశ్, పరమేష్, శివ, లింగయ్య, సతీష్‌రావు, శ్రీశైలం ఉన్నారు.

నిరుపేదకు చేయూత


నగదు అందజేస్తున్న ప్రతినిధులు

నకిరేకల్ : నల్లగొండలోని పెద్దబండ వద్ద హనుమాన్ గుడి సమీపంలో నివాసం ఉంటున్న సంకరబోయిన లక్ష్మి కి బ్రెయిన్‌లో రక్తం గడ్డ కట్టడంతో స్థానిక ఐకాన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. లక్ష్మి భర్త ఏడేళ్ల ఏళ్ల క్రితం అనారోగ్యంతో చనిపోయారు. నిరుపేద కుటుంబం కావడంతో చికిత్స కోసం డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న లక్ష్మికి నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ప్రతినిధులు ఆస్పత్రికి వెళ్లి రూ.20,200 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్, రాసమల్ల శ్రీను, కందుకురి శ్రీకాంత్, సంకోజు సతీష్, గుండ్ల సైదులు, మాదగోని కృష్ణ, అల్లి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ డిప్యుటేషన్లు రద్దు చేయాలి

నల్లగొండ టౌన్ : షెడ్యూల్డ్ కులాల శాఖ నల్లగొండ డీడీ కార్యాలయంలో అక్రమ డిప్యుటేషన్లను వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. డీడీ కార్యాలయం పూర్తిగా అవినీతిమయమైందని, విచారణ చేపట్టి ప్రక్షాళన చేయాలని ఉన్నతాధికారులను కోరారు.

యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొడిగె స్వామి



నార్కట్‌పల్లి : నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నార్కట్‌పల్లి మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన బొడిగె స్వామి నియమితులయ్యారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి ఆదివారం నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పబ్బతిరెడ్డి వెంకట్‌రెడ్డి, నార్కట్‌పల్లి మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, పాశం శ్రీనివాస్‌రెడ్డి, వడ్డె భూపాల్‌రెడ్డి, జేరిపోతుల భారత్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల కరపత్రం ఆవిష్కరణ


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

శాలిగౌరారం : కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల కరపత్రాన్ని శాలిగౌరారం మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లకొండ పరమేశ్, మండల అధ్యక్షుడు పాకాల సతీష్, పెరుమాండ్ల నరేశ్, లోడంగి మహేశ్, జోలం మహేశ్, వినయ్, నాగరాజు, సాయి, భరత్, సత్యసాయి, నితిన్, సాయికుమార్, మహేశ్, తరుణ్, తిమోతి, మురళి, గణేశ్, నవీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారం

మర్రిగూడ : మునుగోడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ అజ్జిలాపురం గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాలునాయక్, గ్రామశాఖ అధ్యక్షుడు పల్లె యాదగిరి, యాదయ్య, నర్సింహ, ముత్యాలు, శ్రీను పాల్గొన్నారు.

మళ్లీ ఏడుస్తుండు.. నమ్మి మోసపోవద్దు

- నల్లగొండ ఎన్నికల ప్రచారంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు


ప్రచారం చేస్తున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి


అభివాదం చేస్తున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ : 'గత ఎన్నికల్లో జెండూబాం రాసుకుని ఏడ్చిండు.. మీరు ఒక్కసారి ఓటేస్తే మిమ్ములను ఐదేళ్లు ఏడిపించిండు.. నేను ఏమనకున్నా ఇప్పుడు మళ్లీ ఏడుస్తుండు.. ఆయనను నమ్మి మోసపోవద్దు తల్లుల్లారా.. అక్కల్లారా.. చెల్లెల్లారా' అని బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డిని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ నల్లగొండ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నల్లగొండ పట్టణంలోని 41, 42 వార్డుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు పర్యటించారు. ఇల్లిల్లూ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పేదోళ్లకు అండగా ఉంటానని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నల్లగొండ మున్సిపాలిటీ చైర్మన్ మూడుమార్లు జనరల్ కేటగిరీ అయినప్పటికీ బీసీలనే చైర్మన్‌గా చేశానని గుర్తు చేశారు. కేసీఆర్ మళ్లీ నల్లగొండకు వచ్చి మళ్లీ దత్తత అని మాయమాటలు చెబితే నమ్మవద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కౌన్సిలర్ కేసాని వేణు, దుబ్బ అశోక్‌సుందర్, అబ్బగోని కవిత, కేసాని కవిత, దుబ్బ రూప, సూరెడ్డి సరస్వతి, ఉయ్యాల జానయ్య, ఖలీల్, రషీద్, అమేర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీసీ సంఘాల నాయకులు

బీసీ సంఘాల రాష్ట్ర నాయకుడు సింగం లక్ష్మీనారాయణ 100 మంది కార్యకర్తలతో కలిసి ఆదివారం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తానని అన్నారు.

క్రైస్తవులకు అండగా కాంగ్రెస్ పార్టీ

రామగిరి(నల్లగొండ): క్రైస్తవులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. తిప్పర్తి మండలం మల్లెపల్లివారిగూడెం బేతనీయ క్రిస్టియన్ మినిస్ట్రీస్ చర్చిలో పలువురు క్రిస్టియన్ మహిళలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే క్రిస్టియన్ల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడతామన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి ప్రీతిప్రశాంత్, దాసరి సరితనవీన్, ప్రభావతిరాము, అశ్విని, రూతు, మహేశ్వరి, కొండమ్మ, జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, డేవిడ్‌రాజు, శ్యాంసన్, సామ్యూల్ జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరిక

కనగల్ : ఎం గౌరారం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు 150మంది ఆదివారం పిల్లి కృష్ణంరాజు సమక్షంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, పాపయ్య, వెంకటయ్య, భిక్షం, నాగయ్య, ఎల్లేష్, బాలకృష్ణ, ఆరుట్ల నాగయ్య, అనూష, మల్లయ్య, రాములమ్మ, పార్వతమ్మ తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు


కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

కనగల్ : మండల కేంద్రానికి చెందిన 200 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మండడి రాంచంద్రరెడ్డి, సర్పంచ్ నర్సింగ్ సునితాకృష్ణయ్యగౌడ్, ఎండీ హాఫీజ్, నర్సింగ్ లక్ష్మయ్య, మురళీధర్‌గౌడ్, పెద్దులు, శ్రవణ్, నక్క సైదులు తదితరులున్నారు.

పాశం రాంరెడ్డి సమక్షంలో..


కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్ఎస్ నాయకులు


రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పీఏసీఎస్ డైరెక్టర్ బ్రహ్మచారి, బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు వాడాల జానయ్యతో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బత్తిని మట్టయ్య, పల్లపు వెంకన్న, జానకిరాములు, వాడాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో..


పార్టీలోకి ఆహ్వానిస్తున్న చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

శాలిగౌరారం : మండలంలోని తిరుమలరాయుని గూడెంకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు పెంబెల్ల భిక్షం తన అనుచరులతో కలిసి ఆదివారం టీ పీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో శాలిగౌరారంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నెబోయిన సుధాకర్, బండపల్లి కొమరయ్య, గూని వెంకటయ్య, వడ్లకొండ పరమేశ్, పాకాల సతీష్, పెరుమాండ్ల నరేశ్, నక్క మల్లేష్, వాడపల్లి గిరి, అంజయ్య, భిక్షం, ఇబ్రహీం, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

మర్రిగూడ : మండలంలోని మేటిచందాపురం పరిధి ఇందుర్తి గ్రామానికి చెందిన పలువురు బీజేపీ కార్యకర్తలు మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారిలో ఏరుకొండ రఘు, ఏరుకొండ యాదయ్య, యాదగిరి, వెంకటేష్, చిట్టిమల్ల భిక్షపతి, నీలంకం శ్రీను, సురేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సరితనగేష్, గ్రామశాఖ అధ్యక్షుడు అయితగోని అశోక్, చెరుకు లింగంగౌడ్, అబ్బయ్య, ఏరుకొండ లింగస్వామి, గణేష్, రమేష్ పాల్గొన్నారు.

నా రాజీనామాతోనే మునుగోడు అభివృద్ధి

- మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి


మాట్లాడుతున్న రాజగోపాల్ రెడ్డి

మునుగోడు : 'గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేటలాగా మునుగోడును అభివృద్ధి చేయాలని అసెంబ్లీలో గొంతు చించుకుని మొత్తుకున్నా పట్టించుకోని సీఎం కేసీఆర్.. నేను రాజీనామా చేసిన వెంటనే వందల కోట్ల నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్నాడు' అని కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మునుగోడులోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను రాజీనామా చేసిన వెంటనే ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న గట్టుప్పల్ మండలంతోపాటు చండూరు రెవెన్యూ డివిజన్, రోడ్ల మరమ్మతులు, సీసీ రోడ్ల నిర్మాణం చేశారన్నారు. తాను కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరినా, బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరినా కేవలం మునుగోడు అభివృద్ధి, సీఎం కేసీఆర్ కుటుంబ పాలన అంతమొందించడానికే అన్నారు. 100 మంది ఎమ్మెల్యేలతోపాటు మంత్రులు, చివరికి సీఎం కేసీఆర్ వచ్చి తనను ఓడగొట్టేందుకు ప్రయత్నాలు చేసినా తనను నమ్ముకుని 87వేల ఓట్లువేసి నైతికంగా గెలిపించిన మునుగోడు ప్రజలను తన గొంతులో ప్రాణం ఉన్నంతవరకు కాపాడుకుంటానన్నారు. టీపీసీసీ అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి, ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత మాట్లాడుతూ రాజగోపాల్‌రెడ్డికి టికెట్ వచ్చినందుకు తాము ఏమాత్రం బాధపడడం లేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు శక్తి వంచలేకుండా పనిచేస్తామన్నారు.

ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించాలి

పేదరిక నిర్మూలనకు కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఆరు గ్యారంటీలను ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించాలని ఏఐసీసీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నెర్లకంటి సూచించారు. ఫేస్‌బుక్, వాట్సాప్ ఉన్న కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను నిత్యం పోస్టు చేయాలన్నారు.

వైఎస్సార్ వేషధారణలో ప్రసంగం..

సమావేశంలో మునుగోడు మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన ఓ కాంగ్రెస్ కార్యకర్త వైఎస్సార్ వేషధారణలో వచ్చి ప్రసంగించారు. మాజీ ఎంపీపీ పోలగోని సత్యం గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చౌటుప్పల్ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మేకల ప్రదీప్ రెడ్డి, జాల వెంకన్న యాదవ్, పాల్వాయి చెన్నారెడ్డి, నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, పూల వెంకటయ్య, కోడి గిరి, భీమనపల్లి సైదులు, సురిగి నర్సింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురు ముస్లింలు చేరిక

మునుగోడు మండల కేంద్రానికి చెందిన దాదాపు 30 మందికి పైగా ముస్లింలు మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ అన్వర్ ఆధ్వర్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరినవారిలో ఎండీ కాలేద్, గౌస్, గాలిబ్, అల్లాహుద్దిన్, తాజ్, ఉమర్, జావిద్, నదీం తదితరులు ఉన్నారు.

కుట్రలు చేసేవారికి తగిన బుద్ధి చెప్పాలి

- నకిరేకల్ బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి


చిట్యాల : చిన్నకాపర్తిలో మాట్లాడుతున్న నకిరేకల్ బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య

చిట్యాల : తనలాంటి పేద నాయకులపై కొందరు పెద్దలు చేస్తున్న రాజకీయ కుట్రలను తిప్పికొట్టి రాబోయే ఎన్నికల్లో ప్రజలు వారికి బుద్ధి చెప్పాలని కోమటిరెడ్డి బ్రదర్స్‌ను ఉద్దేశించి నకిరేకల్ బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలంలోని ఆరెగూడెం, మొర్సుగూడెం, చిన్నకాపర్తి, బోయగుబ్బ గ్రామాల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం, సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు తాను బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వివరించారు. కోమటిరెడ్డి బ్రదర్స్ నిన్నటివరకు చెరో పార్టీలో ఉంటూ నేడు పార్టీలు మారవచ్చు కానీ, నియోజకవర్గ అభివృద్ధికి తాను పార్టీ మారితే రాజకీయ కుట్రలు చేయడాన్ని ప్రజలంతా గమనించాలన్నారు. ఈ ఎన్నికల్లో నకిరేకల్‌లో తాను ఘన విజయం సాధించబోతున్నానని, ఇక నల్లగొండ, మునుగోడు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల తరఫున ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునిత వెంకటేష్‌గౌడ్, ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, సర్పంచ్‌లు బోయపల్లి వాణి శ్రీనివాస్, అర్రూరి లాలమ్మ స్వామి, మర్రి జలందర్‌రెడ్డి, ఎంపీటీసీలు పెద్దబోయిన సత్తయ్య, ముద్దసాని సీతారమణారెడ్డి, ఉప్పరబోయిన అంజమ్మ స్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, ప్రధానకార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న చలమల్ల కృష్ణారెడ్డి

మునుగోడు : బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన మునుగోడు మండలంలోని పలువురు నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. మునుగోడు మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలకు చెందిన దాదాపు 50 మందికిపైగా నాయకులు ఆదివారం దామెర గ్రామంలోని చలమల్ల కృష్ణారెడ్డి క్యాంపు కార్యాలయంలో బీజేపీ కండువా కప్పుకున్నారు. బీజేపీలో చేరినవారిలో మునుగోడుకు చెందిన బొడ్డు నాగరాజుగౌడ్, మాదగోని నరేందర్ గౌడ్, పందుల రాజేష్, పులిపలుపుల గ్రామానికి చెందిన జనగాం వెంకన్న, కమ్మంపాటి మారయ్య, బొల్గూరి శంకరయ్య, నర్సింహ, బి. ప్రభాకర్, బి.స్వామి, పందుల యాదగిరి, వెంకయ్య, పగిళ్ల బాలరాజు, మునుగోడు మధు, అశోక్‌లు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కందుల సూర్యప్రకాష్, సురిగి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారం కోసం ఐక్యంగా ఉండాలి


కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న యాదగిరి

నల్లగొండ టౌన్ : రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవడానికి బీసీలంతా ఐక్యంగా ముందుకు సాగాలని బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండలో బీసీ రాజ్యాధికార సమితి నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ 65 శాతం ఉన్న బీసీలు 12 శాతం ఉన్న ఇతర కులాలకు పదవులు కట్టబెట్టడం సరికాదన్నారు. బీసీలందరూ తమ ఓటును తమవారికే వేసుకుని రాజ్యాధికారాన్ని సాధించుకోవాలన్నారు. టీడీపీ ఇన్‌చార్జ్ ఎల్వీ యాదవ్ మాట్లాడుతూ బీసీలందరూ పార్టీలకతీతంగా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో అలివేలు, మామిడి పద్మ, మార్గం సతీష్‌కుమార్, అజయ్, ఆకునూరి సత్యనారాయణ, కోటి, కల్లూరి సత్యంగౌడ్, మండలి లింగయ్య యాదవ్, భీమనపల్లి వెంకటయ్య, రామ్‌కుమార్, శివ, సరేందర్, స్వామి, రవీంద్రచారి మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న కోమటిరెడ్డి

- నల్లగొండ బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్ రెడ్డి


పార్టీలోకి ఆహ్వానిస్తున్న కంచర్ల భూపాల్ రెడ్డి, చెరుకు సుధాకర్


ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కంచర్ల

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ ప్రజలు తిరస్కరిస్తే పారిపోయిన కోమటిరెడ్డి..మళ్లీ నల్లగొండను చీకట్లో నెట్టేందుకు మాయమాటలు చెప్పి మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని నల్లగొండ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి అన్నాడు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని 32, 46వ వార్డులకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు, టీఎస్‌యూ నాయకులు బీఆర్ఎస్ నేత చెరుకు సుధాకర్ ఆధ్వర్యంలో 500 మందికి పైగా నల్లగొండ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కాగానే బీపీఎల్ కుటుంబాలకు సన్నబియ్యం అందిస్తామన్నారు. చెరుకు సుధాకర్ మాట్లాడుతూ కంచర్ల భూపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుహాన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ అభిమన్యు శ్రీనివాస్, బోనగిరి దేవేందర్ రహీంఖాన్ కిరణ్‌రెడ్డి సింగారపు విజయ్ పాలకూరి సైదులు గౌడ్ సైదమ్మ రఘు పాల్గొన్నారు.

అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో నల్లగొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, తనను ఆశీర్వదించి మరోసారి గెలిపించాలని నల్లగొండ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం సాయంత్రం నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని 41వ వార్డులో వార్డు ఇన్‌చార్జ్ యాట జయప్రదరెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస నగర్ కాలనీలో భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి సామాన్యులకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కిందన్నారు. కాంచనపల్లి రవీందర్‌రావు, దండేపల్లి శంకర్, గడిపల్లి కోటి, దిలీప్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

కనగల్ : జి.యడవల్లి గ్రామానికి చెందిన బీజేపీ కనగల్ మండల ఉపాధ్యక్షుడు కొరివి శ్రీనివాస్ తోపాటు బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 30 కుటుంబాలు ఆదివారం నల్లగొండ పట్టణంలోని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దోటి శ్రీనివాస్, రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి నర్సిరెడ్డి, సర్పంచ్ పులకరం యాదమ్మమారయ్య, మత్స్యశాఖ చైర్మన్ భార్గవ్, చామల చక్రి, నకిరేకంటి వెంకటేశ్ తదితరులున్నారు.

కేసీఆర్ పాలనలో బ్రాహ్మణులకు సముచిత గౌరవం

- నల్లగొండ బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్ రెడ్డి


మాట్లాడుతున్న కంచర్ల భూపాల్ రెడ్డి

నల్లగొండ టూటౌన్ : సీఎం కేసీఆర్ పాలనలో బ్రాహ్మణులకు సముచిత గౌరవం లభించిందని నల్లగొండ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బ్రాహ్మణ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దేశంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుచేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని అన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సమాజం అంతా కేసీఆర్‌కు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లా వేణుగోపాలరావు, చకిలం వేణుగోపాలరావు, పులిజాల యాదగిరిరావు, రంగరాజు, శ్రీనివాసరావు, శ్రీనివాస్, హరిశర్మ, యాదగిరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ గడ్డపై కాషాయ జెండా ఎగురవేస్తాం

- నల్లగొండ బీజేపీ అభ్యర్థి మాదగాని శ్రీనివాస్ గౌడ్


ప్రచారం చేస్తున్న మాదగాని శ్రీనివాస్‌గౌడ్

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ గడ్డపై కాషాయ జెండా ఎగురవేస్తామని బీజేపీ నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి మాదగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్‌లో గల వీటీ కాలనీ హనుమాన్ ఆలయంలో బీజేపీ నాయకులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 36వ వార్డు వివేకానంద నగర్ కాలనీ, వీటీ కాలనీ, యాట కన్నారెడ్డి కాలనీల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని అన్నారు. కేవలం బీజేపీ ప్రభుత్వంతోనే తెలంగాణలో కేసీఆర్ అవినీతి అక్రమాలను ఆపగలుగుతామన్నారు. ఈ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీజేపీ సీనియర్ నేత గోలి మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, నాగం వర్షిత్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి, కౌన్సిలర్లు బొజ్జ మల్లికనాగరాజు, రావిరాల పూజిత, నాయకులు వెంకటేశ్వర్లు, దాసరి సాయి, నూకల వెంకట్‌నారాయణ రెడ్డి, ఆవుల మధు, చర్లపల్లి గణేశ్, వంగూరి రాఖీ, ఏరుకొండ హరి తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ గౌడ్ సతీమణి ఇంటింటి ప్రచారం

నల్లగొండ బీజేపీ అభ్యర్థి మాదగాని శ్రీనివాస్‌గౌడ్ సతీమణి విజయలక్ష్మి ఆదివారం నల్లగొండ పట్టణంలోని 16వ వార్డు చంద్రగిరి విలాస్‌లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి శ్రీనివాస్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అండాలు, నీరజ, కాశమ్మ, భవాని, హైమావతి, తార, దేవి, కవిత పాల్గొన్నారు.

కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వీరేశం


పార్టీలోకి ఆహ్వానిస్తున్న వేముల వీరేశం

కట్టంగూర్ : కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు ఆదివారం నకిరేకల్‌లో వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాద యాదగిరి, రెడ్డిపల్లి సాగర్, చెరుకు సైదులు, చెరుకు శ్రీను పాల్గొన్నారు. పార్టీలో చేరినవారిలో పెద్ది శివకాంత్, కొంపెల్లి వినోద్, మద్దెల రాము, సతీష్, మహేష్, చంటి, జిల్లా నవీన్, చిత్తలూరి సాయి, చెరుకు సురేష్, చెరుకు నాగరాజు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

చిట్యాల : మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు (శివనేనిగూడెం)కు చెందిన వివిధ పార్టీల నాయకులు నూతి సైదులు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారిలో నూతి రేణుక, రుద్రవరం లక్ష్మమ్మ, రుద్రవరం ప్రశాంతి, రుద్రవరం లక్ష్మమ్మ, జానకమ్మ, రాములు, సహదేవులు, స్వామితో పాటు మరికొందరు ఉన్నారు.

అకాల వర్షానికి తడిసిన ధాన్యం


చిట్యాలలో అకాల వర్షంతో తడిసిన ధాన్యం

చిట్యాల : పట్టణంలో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. జోరుగా వర్షం పడడంతో రైతులు ఆరబెట్టిన ధాన్యంపై పట్టాలు కప్పే ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ఇప్పటికే వారం రోజులుగా తేమ శాతం తగ్గించేందుకు ధాన్యం ఆరబెట్టామని, ఇప్పుడు అకస్మాత్తుగా వర్షం పడడంతో వర్షపు నీటితో ధాన్యం పూర్తిగా తడిసిపోయిందని రైతులు వాపోయారు.


చిట్యాలలో ధాన్యం కుప్పల మధ్యకు చేరిన వర్షపు నీరు